GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం
విశాఖపట్నం

# గీతం ఇంజనీరింగ్ ప్రవేశాలకు అనూహ్య స్పందన

## 11 నుంచి దేశ వ్యాప్తంగా 48 కేంద్రాలలో ప్రవేశ పరీక్ష

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో ఇంజనీరింగ్, ఫార్మశీ కోర్సులలో ప్రవేశానికి గాను ఏప్రిల్ 11వ తేదీ నుంచి నిర్వహించనున్న గీతం అడ్మిషన్ టెస్ట్ - 2018 కు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి అనూహ్య స్పందన లభించింది. దాదాపు 80 వేల మంది విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఒడిస్సా, పశ్చిమ బెంగాల్, న్యూఢిల్లీ సహా దేశంలోని 48 పట్టణాలలో ఆన్‌లైన్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు. ఏప్రిల్ 11వ తేది నుంచి 26 వ తేది వరకు జరిగే ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్లాట్ బుకింగ్ ద్వారా పరీక్ష తేదీలను, ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. గీతం వెబ్‌సైట్ ద్వారా తమ అప్లికేషన్ నెంబర్ సహాయంతో స్లాట్ బుకింగ్ చేసుకున్న విద్యార్థులు వెంటనే హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని సూచించారు.

రెండు గంటల కాలవ్యవధి గల ప్రవేశ పరీక్ష 400 మార్కులకు ఉంటుందని తప్పు సమాధానానికి ఒక మార్కును తీసివేయటం జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష పూర్తి అయిన నాలుగు రోజులలో అంటే ఏప్రిల్ 30వ తేదిన ఫలితాలను వెల్లడిస్తామని అడ్మిషన్ల డైరక్టర్ తెలిపారు. గీతం ప్రవేశ పరీక్షలో మొదటి 10 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 11 నుంచి 100 ర్యాంకు వరకు లభించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని వెల్లడించారు. గీతం ప్రవేశపరీక్షలో విద్యార్థులకు లభించిన ర్యాంక్ ఆధారంగా అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాల్లో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ లోనూ, కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ఆన్‌లైన్ విధానంలో అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కర్ణాటక విద్యార్థులకు 25 శాతం సీట్లు బెంగళూరు కేంపస్‌లో ప్రతిభ ఆదారంగా భర్తి చేస్తామన్నారు.

తేది: 09-04-2018,
విశాఖపట్నం.

పత్రికా సంబంధాల అధికారి
గీతం విశ్వవిద్యాలయం